RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 12 ఆదివారం సంపుటి : 27 సంచిక : 251



## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి శిద్దా

2లో

## ఒక్క అవకాశమని
# నిలువునా ముంచారు
### - వైకాపా నాయకులపై కందుల విమర్శలు



## వినుకొండ నుంచి పుల్లలచెరువు మీదుగా
# శ్రీశైలానికి బస్సు



### - బస్సు ప్రారంభించిన వైసిపి నేత గోవింద రెడ్డి

అగ్ని న్యూస్, పుల్లలచెరువు: ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలం కు నూతనంగా గ్రామీణ ప్రాంతాల నుంచి ఏర్పాటు చేసిన బస్సు సర్వీసును ఆర్టీసీ డిఎంతో కోటేశ్వరరావు నాయక్ తో కలిసి రాష్ట్ర ఓసి యూత్ అధ్యక్షుడు గోవింద రెడ్డి ప్రారంభించారు. శనివారం ఆర్టిసి బస్టాండ్ లో వినుకొండ నుంచి వెల్లటూరు, వెంకటరెడ్డి పల్లి, రాచకొండ పుల్లలచెరువు, ఎర్రగొండపాలెం మీదుగా నూతన బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి సురేష్, మాజీ టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి,ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి లో సహాయ సహకారాలతో వినుకొండ నుంచి శ్రీశైలంబస్సు సర్వీసు ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. నూతన బస్ సర్వీస్ ఏర్పాటు చేసినందుకు ఆర్టీసీ డిఎం కు ధన్యవాదాలు 2లో

## 16 నుంచి అయ్యప్ప ఆలయం లో అన్నదానం




అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 16 నుంచి డిసెంబర్ 26 వ తేదీ వరకు అయ్యప్ప స్వాములకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు 2లో



## గుర్తు తెలియని వాహనం ఢీకొని
# చిరుత మృతి

అగ్ని న్యూస్,శ్రీశైలం: శ్రీశైలం సమీపంలోని పాలధార పంచదారగుట్ట వద్ద శనివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొని చిరుత పులి మృతి చెందింది. ఈ ప్రాంతంలో గతంలో పలుమార్లు రాత్రి వేళలో శ్రీశైలం వెళ్లే భక్తులకు, స్థానికులకు చిరుత కనపడిన విషయం విధితమే. చిరుత మృతి చెందిన సంఘటన 2లో

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి శిద్దా

అగ్ని న్యూస్,ఒంగోలు: రాష్ట్ర ప్రజలకు, ప్రకాశం జిల్లా ప్రజలకు మాజీమంత్రి, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిద్దా రాఘవరావు శనివారం ఒక ప్రకటనలో దీపావళి శుభా కాంక్షలు తెలిపారు. చికటిని ప్రారద్రోలి వెలుగులు అందించే దీపావళి, కష్టనష్టాలను అధి గమించి అందరిలో ఆనందం నింపే పండుగ దీపావళి అని ఆయన అన్నారు. ప్రతి లోగి లిలో ఈ దీపావళిపండుగ వెలుగు కాంతులు నింపాలని, మీ కుటుంబాలు ఆనందంతో పండుగ జరుపుకోవాలని,ఉజ్వల వెలుగులు వుండాలని ఆకాంక్షిస్తు అందరికి దీపావళికి పండగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు శిద్దా రాఘవరావు పేర్కొన్నారు.

## ఒక్క అవకాశమని నిలువునా ముంచారు

అగ్ని న్యూస్,మార్కాపురం: ఒక్క సారి అవకాశం ఇవ్వాలని ప్రాధేయపడి అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలను నిలువునా మోసం చేస్తున్నారని టీడీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి విమర్శలు చేశారు. మార్కాపురం పట్టణంలోని 30 వ వార్డులో "బాబు షూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ" కా ర్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 30 వ వార్డ్ లో ఇంటింటికి తిరుగు తూ రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అందించబోయే సంక్షేమ పథకాలను వివరించా రు. చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేశారని, వార్డులో మహిళలు సైతం వా పోతున్నారని గత నాలుగున్నర సంవత్సరంల నుండి రాష్ట్రంలో 75 వేల అక్రమ కేసులు తెలుగుదేశం కార్యకర్తలపై బనాయించారని ఆరోపించారు. మార్కాపురం పట్టణంలో వై సిపి నాయకుల భూదాహానికి అంతే లేదు అని,భూకబ్జాలు పెరిగిపోయాయని వాపోయా రుఇక ఈ ప్రాంతం తన సొంత ప్రాంతమని గతంలో మంచినీటి ఎద్దడి ఉన్నప్పుడు సొం త నిధులతో ట్యాంకర్లు ఏర్పాటు చేసి నీటి సరఫరా చేశానని గుర్తు చేశారు. వచ్చే ఎన్నిక ల్లో ప్రజలు ఆలోచించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కందుల రామిరెడ్డి, కనిగిరి బాల వెంకటర మణ,నాలి కొండయ్య యాదవ్, గులాబ్, పఠాన్ ఇబ్రహీం, ఖాన్, కొమ్మిరెడ్డి శ్రీనివాస్, 30 వ వార్డు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినుకొండ నుంచి పుల్లలచెరువు మీదుగా శ్రీశైలానికి బస్సు

తెలియజేశారు. బస్సు ఉదయం 6 గంటలకు వినుకొండలో బయలుదేరి 12 గంటలకు శ్రీశైలం చేరుకుంటుందని, 12. 45 నిమిషాల నుంచి తిరిగి రాత్రి 7 గంటల 30 నిమి షాలకు వినుకొండ చేరుకుంటుందని డిఎం తెలిపారు. కార్యక్రమంలో అన్న సుబ్బారావు, పులిపాటి రామారావు రెడ్డి, నగేష్, చింత ఆదిరెడ్డి, గ్రంధి శిల హనుమంతరావు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని చిరుత మృతి

తెలిసిన వెంటనే ఘటన స్థలానికి సున్నిపెంటరేంజ్ ఆఫీసర్ నర్సింహులు చేరుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం చిరుతపులిని సున్నిపెంటకు తరలించినట్లు అటవీశాఖ అధికారు లు తెలిపారు. చనిపోయిన చిరుత పులి ఆరు నెలల చిరుత గా గుర్తించిన అటవీశాఖ అధికారులు.

## 16 నుంచి అయ్యప్ప ఆలయం లో అన్నదానం

తెలిపారు. శనివారం మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ కు అన్నదాన కార్య క్రమం లో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో అయ్యప్పస్వామి సేవా సంఘం ప్రతినిధులు మల్లికార్జున, క్రిష్ణయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం

### - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సైదా



అగ్ని న్యూస్,మార్కాపురం:రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని శనివారం మార్కాపురంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ మార్కాపూర్ నియో జకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియో జకవర్గ బాధ్యులు షేక్ సైదా కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కోరారు. కేంద్రంలో బిజెపి ప్ర భుత్వం మోడీ నాయకత్వంలో ఎలాంటి అభివృద్ధిని సంక్షేమాన్ని చేపట్టకుండా మతమౌ ఢ్యంతో రాజ్యమేలుతున్నారని, రాష్ట్రానికి చెందిన వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మోడీ కి భయపడి రాష్ట్ర హక్కులను మోడీకి తాకట్టు పెడుతున్నారని సైదా తీవ్రంగా విమర్శిం చారు. మార్కాపురం నియోజకవర్గం ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని తిరిగి పూర్వ వైభవం సంతరించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు. నియోజకవర్గ పరిధిలోని మార్కాపురం తర్లుపాడు,కొనకల మిట్ల, పొదిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని,వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి నీళ్లు ఇవ్వాలని, మార్కాపూర్ కేంద్రంగా జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాలని, మార్కాపురం పొదిలి పట్టణాల్లో మంచినీటి సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కృషి చేయాలని పలు తీర్మానాలు చేశారు. స్వాతంత్ర సమరయోధు లు దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి ,మౌలానా అబుల్ కలాం ఆజాద్ 134వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన దేశానికి చేసినటువంటి సేవలను, విద్యారంగాన్ని రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో షేక్ సైదా పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోండి- ఎస్ఐ నరసింహారావు



అగ్ని న్యూస్, కంభం: హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవచ్చుని బేస్తవారిపేట ఎస్సై బి.నరసింహారావు తెలిపారు. పందిళ్లపల్లి టోల్ ప్లాజా వద్ద శనివారం ఆయన నో యా క్సిడెంట్ డే కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ ధరించకుండాని బంధనలను ఉల్లంఘించిన వారికి అపరాధ రుసుము విధించారు. అనంతరం ఎస్ఐబి .నరసింహారావు వాహనదారులకు హెల్మెట్ ఉపయోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించి వాహనాలునడ పటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగ పడుతుందని అన్నారు. కనుక ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు అండర్ 15 షటిల్ టోర్నమెంట్ ప్రారంభం



అగ్ని న్యూస్, మార్కాపురం:స్థానిక డాక్టర్ వైయస్సార్ క్రీడా వికాస కేంద్రం ఇండోర్ స్టేడియం నందు చిల్డ్రన్ డే సందర్భంగా ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు అండర్ 15 బాల, బాలికలకు షటిల్ టోర్నమెంట్ డబుల్స్ ను ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి ప్రారంభించనున్నారు అని మార్కాపురం స్పోర్ట్స్ అండ్ యోగ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు భీమవరం వెంకటేశ్వర్ రెడ్డి తెలియజేశారు.మార్కాపురం డివిజన్‌స్థాయి విద్యార్థులు అందరూ పాల్గొనవచ్చునన్నారు. విజేతలకు షీల్డ్స్, మెడల్స్, సర్టిఫికెట్స్ కమిటీ ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు. వచ్చిన క్రీడాకారులకు, క్రీడాభిమానులకు మా కమిటీ ద్వారా మధ్యాహ్నము భోజన సదుపాయం కల్పించబడుతుందని తెలిపారుఈ కార్యక్రమంలో మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ , మార్కెట్ యార్డ్ చైర్మన్ గొలమారి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, యం.ఈ.ఓ లు, ప్రధానఉపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొననున్నారని ఆయన తెలిపారు.విలేకరుల సమావేశంలో కాశయ్య, అమీర్,గుంటక సుబ్బారెడ్డి, పిన్నిక నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## వాసవి విద్యానికేతన్ లో ముందస్తు దీపావళి వేడుకలు

అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక వాసవి విద్యా నికేతన్ లో ముందస్తు దీపావళి వేడుకలు అంబరాన్ని అంటేలా శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కే రంగయ్య ఆధ్వర్యంలో విద్యార్థులతో ఉపాధ్యాయులు బాణాసంచా కాల్పించి, ఆనందోత్సాహాలతో నరకాసురుని దహనం చేశారు. ముందుగా నరకాసురుని గురించి, దీపావళి విశిష్టతను తెలిపి చెడుపై మంచి గెలిచినప్పుడు సంతోషంతో దీపావళి జరుపుకుంటామని అన్నారు. దీపావళి నాడు అమావాస్య అయినందున దీపాలతో వెలుగులు విరజిమ్మేందుకు దీపాల వరసతో దీపావళి జరుపుకుంటామని, అజ్ఞానాన్ని పారద్రోలి జ్ఞానాన్ని ఆర్జించడమే ఈ దీపావళి యొక్క ప్రాముఖ్యత అని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఇన్చార్జి కే రంజిత్‌కుమార్ ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ వైస్ ప్రిన్సిపాల్ లావణ్య సహకారంతో పండుగ వాతావరణం నెలకొల్పి అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని ముగించారు.



## పశ్చిమ ప్రకాశాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

### - కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

అగ్ని న్యూస్, మార్కాపురం: పశ్చిమ ప్రకాశంను కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త జావేద్ అన్వర్ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ నుండి ర్యాలీగా బయలుదేరి కోర్టు సెంటర్ నందు మానవహారం నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. జగన్ డౌన్ డౌన్, సిఎం,అసమర్ధ మంత్రులు అంటూ నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త అన్వర్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నాయని పార్టీ నాయకులంతా గ్రామ,పట్టణ స్థాయిలో పార్టీ బలోపేతానికి, అభివృద్ధికి కృషి చేయాలని నాయకులను, కార్యకర్తలను కోరారు. అనంతరం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. మార్కాపురం నియోజకవర్గంలోని మండలాలు కరువుతో విలయతాండవం చేస్తుంటే ప్రభుత్వం పట్టీపట్టనట్టు వ్యవహరిస్తూ చోద్యం చూస్తున్నారని అన్నారు. వర్షాలు లేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో పంటలు నష్టపోయిన రైతుకు లక్ష రూపాయలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వెలుగొండ ప్రాజెక్టు నుండి నీరు వస్తే జలకలతో రైతులు ఆనందంగా ఉండవలసిన సమయాన సరియైన సమయానికి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడంతో రైతులకు ఎంతో నష్టం జరిగిందని, వెలుగొండ ప్రాజెక్టు కింద భూమి కోల్పోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అధికార ఎర్తీ ప్రభుత్వ విధానాలను మార్చుకోకపోతే రాబోయే ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. పార్టీ నేతలు కార్యకర్తలతో సమావేశమైన సమన్వయకర్త అన్వర్ రాష్ట్ర కమిటీ జిల్లా,అధ్యక్షుడు ఆదేశాల మేరకు ప్రతి నెల 11న పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమం లో సమన్వయ కమిటీ సభ్యులు సయ్యద్ అన్వర్, దూదేకుల ఖాసీం వలీ.జిల్లా రైతు నాయకులు గాలి వెంకట్రామిరెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి షేక్ బాష,పార్టీ సీనియర్ నాయకులు శీలం రామకృష్ణారెడ్డి, బొగ్గు రామిరెడ్డి,బొర్రయ్య, జిల్లా ఓబీసీ అధ్యక్షులు డి. కాలేమస్తాన్. వై.పాలెం సమన్వయ కమిటీ సభ్యులు యూ.చిన్న కాశయ్య, వి.మోసే, జెడ్డా పెద్ద కాలేబు, యోహాన్, కే.కొండయ్య,జెడ్డా చిన్న కాలేబు, బలుసు పాటి పెద్ద కొండయ్య,దానయ్యలు పాల్గొన్నారు.



## సబ్సిడీపై శనగ విత్తనాల పంపిణీ

అగ్ని న్యూస్, కంభం: రైతులకు సబ్సిడీపై శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని అర్ధవీడు మండలం నాగులవరం గ్రామంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యం పి పి మేడూరి వెంకట్రావు, జడ్పీటిసి చెన్ను విజయ లు ప్రారంభించారు. నాగులవరం గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో రైతులకు పంపిణీ చేశారు. రైతులకు సంబంధిత అధికారులు ఇచ్చిన సూచనలు సలహాలు పాటిస్తూ మంచి దిగుబడులు పొందాలని జడ్పీటిసి చెన్ను విజయ రైతులతో అన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



అగ్ని న్యూస్, మార్కాపురం:స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి విద్యా శాఖ మంత్రి , భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135వ జయంతి వేడుకలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం వేదికగా శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశ విద్యారంగానికి చేసిన సంస్కరణలు,విశిష్టతలను విద్యార్థులకు తెలియజేశారు సాంఘీక శాస్త్ర సీనియర్ ఉపాధ్యాయులు నరాల వెంకటేశ్వర్లు, మౌలానా ఆజాద్ దేశానికి జాతీయ సమైక్యత కోసం ప్రముఖ పాత్ర వహించారని గుర్తు చేశారు. ఉర్దూ ఉపాధ్యాయుడు సయ్యద్ సమీఉల్లా బాషా, మౌలానా అబుల్ కలాం ఆజాద్ విశిష్ట సేవలు, పత్రికా రంగము, రచనా రంగము, కవిగా, రచయితగా,గొప్ప సంస్కర్తగా చేసిన సేవలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి

### చెక్ అందచేసిన జంకె



అగ్ని న్యూస్, మార్కాపురం: మండలంలోని రాయవరం గ్రామ నివాసి కంది రమణమ్మ కి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును మాజీ శాసనసభ్యులు, జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి అందచేశారు . మార్కాపురం పట్టణంలోని జంకె వెంకటరెడ్డి స్వగృహంలో శనివారం రాయవరం గ్రామం వాసులు చెక్ అందుకున్నారు.కార్యక్రమంలో గ్రామ వైకాపా నాయకులు కంది రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి వాము దగ్ధం



అగ్ని న్యూస్,కంభం: ప్రమాదవశాత్తూ నిప్పు అంటుకొని గడ్డి వాము దగ్ధమైన సంఘటన కంభం గ్రామంలోని రంగస్వామి గుడి సమీపంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే త్యాగాల సుబ్బయ్య కు సంబంధించిన గడ్డి వాము ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని దగ్ధమైంది. స్థానికులు గమనించి ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడం తో వెంటనే ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగిందని యజమాని తెలిపారు.

## సావిత్రి కి సిఎం సహాయనిధి చెక్ అందచేసిన జంకె




అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం మండలం తిప్పాయపాలెం గ్రామంనకు చెందిన నల్లబోతుల సావిత్రి కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కును మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి అందచేశారు. శనివారం ఆయన స్వగృహంలో జంకె వెంకటరెడ్డి చెక్ అందచేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య కూడా పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ సుదర్శన్




అగ్ని న్యూస్,త్రిపురాంతకం: త్రిపురాంతకం పోలీసు స్టేషన్ లో ఎస్ఐ బి.సుదర్శన్ బాధ్యతలు చేపట్టారు. సుదర్శన్ ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీ పై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న సుమన్ విఆర్ కు వెళ్ళారు.

## దీపావళి మందుల విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

- ఎస్ఐ పులి రాజేష్




అగ్ని న్యూస్, కంభం: అనుమతులు లేకుండా దీపావళి మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కంభం ఎస్ఐ పులి రాజేష్ హెచ్చరించారు. శనివారం ఆయన కంభం పట్టణంలో ఏర్పాటు చేసిన దీపావళి మందుల దుకాణాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ మండలంలో ఎవరూ లైసెన్స్ లేకుండా దీపావళి పటాకులు అమ్మడం, నిల్వ చేయడం, తయారు చేయడం చేయరాదని హెచ్చరించారు. దీపావళి సందర్భంగా పటాకులు విక్రయించాలనుకునే వారు తాత్కాలిక అనుమతులు పొంది ప్రభుత్వం నిర్దేశించిన స్థలాల్లోనే విక్రయించాలని తెలిపారు. అలానే అనుమతి పొందిన వారు తమ దుకాణాల వద్ద నీరు, ఇసుక,ఇతర అగ్నిమాపక సామగ్రిని కూడా సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు.

## టపాసులు కాల్చే సమయం లో జాగ్రత్తలు తప్పనిసరి



అగ్ని న్యూస్, గిద్దలూరు : నంద్యాల రోడ్డులో వెంకటేశ్వర ఐటిఐ యందు వినాయక స్వామి టెంపుల్ ఎదురుగా సీసీ స్కూల్ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన దీపావళి మందుల దుకాణాల వ్యాపారులకు ఎస్ఐ మహేష్ సూచనలు చేశారు. గిద్దలూరు సమీపంలో ఉన్న సిసి స్కూల్ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన క్రాకర్స్ టాపాస్ వ్యాపారులు అనుమతి లేకుండా అనధికారంగా షాపులు ఏర్పాటుచేసిన, గ్రామాలలో పోలీస్ అధికారుల పర్మిషన్ లేకుండా అమ్మకాలు జరిపిన కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలా ఎవరైనా అనుమతి లేకుండా టపాసులు, క్రాకర్స్ అమ్మకాలు జరిపిన యెడల పోలీసులకు సమాచారం ఇవ్వవలసిందిగా గిద్దలూరు ఎస్సై మహేష్ తెలియపరిచారు.

# జూపూడి పై చర్యలు తీసుకోవాలి

- బ్రాహ్మణ సంఘం డిమాండ్



అగ్ని న్యూస్, మార్కాపురం : కావలిలో జరిగిన సామాజిక సాధికార సదస్సులో మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్ రావు బ్రాహ్మణ కులాన్ని కించపరుస్తూ చేసిన వ్యాఖ్యల్ని మార్కాపురం బ్రాహ్మణ సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. అంటరాని కులంగా భావించే మన కాళ్ళను బాపనోడు పట్టుకునే స్థాయికి తీసుకొచ్చిన జగనన్నకు హ్యాట్సాఫ్  అంటూ బ్రాహ్మణ జాతిని కించ పరిచేలా మాట్లాడటాన్ని సంఘం నాయకులు గోపాలుని హరిహరరావు, ఓరుగంటి మల్లిక్ తప్పుపట్టారు. సామాజిక సాధికారత అంటే సామాజికంగా ఎదుగుదలను కోరుకోవాలే కానీ మరో కులాన్ని  కించపరచడం కాదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నతమైన ఆలోచనలతో చేపట్టిన సామాజిక సాధికార న్యాయానికి మీలాంటి నాయకులు తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. తక్షణమే జూపూడి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని బ్రాహ్మణ సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పాలని, ప్రభుత్వం ఆయనపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు నాగరాజు ,గోపాలుని శేషగిరిరావు, రమేష్,యం. మల్లికార్జున శర్మ, చక్కిలం నారాయణ రావు, సాయి సుబ్బారావు,  మధు,మణి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి దుఖాణాలు పరిశీలించిన ఎస్ఐ



అగ్ని న్యూస్, కంభం: బెస్తవారిపేట ఎస్ఐ బి.నరసింహా రావు దీపావళి మందులను విక్రయిస్తున్న దుకాణాలను పరిశీలించారు. మండలంలో ఎవరూ లైసెన్స్ లేకుండా దీపావళి పటాకులు అమ్మడం, నిల్వ చేయడం, తయారు చేయరాదని ఎస్సై బి.నరసింహా రావు హెచ్చరించారు. దీపావళి సందర్భంగా పటాకులు విక్రయించాలనుకునే వారు తాత్కాలిక అనుమతులు పొంది ప్రభుత్వం నిర్దేశించిన స్థలాల్లోనే విక్రయించాలని తెలిపారు. అలానే తమ దుకాణాల వద్ద నీరు, ఇసుక ఇతర అగ్నిమాపక సామగ్రిని కూడా సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి బడ్డి కొట్లలో దీపావళి పటాకులను విక్రయిస్తున్న పలువురిని హెచ్చరించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే    only soft copy

# ఎదుర్రాళ్ళపాడు లో బాబు ష్యూరిటీ



అగ్ని న్యూస్, కొనకనమిట్ల: కొనకనమిట్ల మండలం లోని ఎదురాళ్లపాడు పంచాయతీ లో కొత్తపల్లి గ్రామం, ఎదురాళ్లపాడు ఎస్సీ పాలెం లో మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి "బాబు షూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ " కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా బూత్ కమిటీ సభ్యులతో సమావేశమై భవిష్యత్తుకు గ్యారంటీ, బాట్ రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలనీ సూచించారు. తరువాత భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేస్తూ భవిష్యత్తు గ్యారెంటీ పదకాలను వివరించారు. ఈకార్యక్రమంలో కొనకనమిట్ల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మోరబోయిన బాబురావు, గ్రామ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)